

2 లో

## యర్రగొండపాలెంలో టీ కొట్టు యజమాని హత్య?

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 27 శనివారం సంపుటి : 28 సంచిక : 94

# కదనరంగం లోకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు



### - ముమ్మర ప్రచారంతో దూసుకుపోతున్న వైసిపి

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

మార్కాపురం పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచార శైలి మార్చింది. ఏకకాలంలో పలువురు కౌన్సిలర్లు వారి, వారి వార్డులలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని వార్డులలో వైసిపి కౌన్సిలర్లు ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో ఎక్కడ చూసినా వైసిపి ఎన్నికల ప్రచార హంగామా కనిపించింది. మార్కాపురం పట్టణ పార్టీ అధ్యక్షులు మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ ఆయన వార్డులో ప్రచారం చేయగా, బుశ్శెట్టి నాగేశ్వరరావు ఆయన వార్డులో ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. వైసీపీకి చెందిన మరో కౌన్సిలర్ చాటకొండ చంద్ర, షేక్ సలీంలు వారి వారి వార్డులలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలా పట్టణంలోని వార్డులలో వైసిపి నాయకులు ప్రచారం నిర్వహించడంతో, స్థానికంగా ఇంటింటికి వైసీపీ సంబంధించిన ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ఓటర్లతో మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలు అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, వంటి పథకాలతో మనం లబ్ధి పొందామని, ఆయన రుణంతీర్చుకునేందుకు మరోసారి ఆయనను ముఖ్యమంత్రి చేయాలని ఆకాంక్షించారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా అనా రాంబాబును, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. వైసిపి ఒక్కసారిగా ప్రచార వ్యూహం మార్చడం గమనించాల్సిన విషయం. ఇప్పటి వరకు స్తబ్దుగా ప్రచారం కొనసాగించడం, ఒక్కసారిగా ప్రచార శైలి మార్చడంతో ప్రజల్లో కూడా వైసిపి ప్రచారం పట్ల కాస్త ఆసక్తి పెరిగింది అని చెప్పాలి.

# 17 వ వార్డు లో వైస్ చైర్మన్ ఇస్మాయిల్ ఇంటింటి ప్రచారం



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 17వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మునిసిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ శుక్రవారం సాయంత్రం ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలుస్తూ సంక్షేమ ప్రభుత్వ సారథి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకునేందుకు మనమంతా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబును, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించుకునేందుకు మనమంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పట్టణ అభివృద్ధి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సాధ్యమని స్పష్టం చేశారు. మంచి మనిషి జనహృదయనేత అన్నా రాంబాబుకు మనఅందరి అండదండలు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డుకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కందుల సమక్షంలో టిడిపిలో 10 కుంటుంబాలు చేరిక



అగ్ని న్యూస్,తర్లుపాడు: కందుల సమక్షంలో శుక్రవారం 10 కుంటుంబాలు వైసిపీ ని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.మండలంలోని కారుమానుపల్లి గ్రామానికి చెందిన మురారి మరియదాస్,మురారి అల్లూరయ్య,మురారి చిట్టూ,మురారి నాసరయ్య,మంచా సుబ్బయ్య,మురారి రమణ,మంచా కొండయ్య, మురారి అనిల్, వెంకటలక్ష్మమ్మ లు టీడీపీ లో చేరారు. వీరిని మార్కాపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కారుమానుపల్లెలో ప్రచార రథంపై ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి ప్రచారం నిర్వహించారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలో ప్రచార రథంపై ప్రచారం నిర్వహించి కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మార్కాపురం జిల్లా చేసి, వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు నీరు అందిస్తామని, పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటానని, బీసీ లు గమనించాలని,బీసీ ల కోసం పుట్టిన పార్టీ టిడిపి అని అన్నారు. మన ప్రాంత సంజీవని అయిన గుండ్లకమ్మ నదికి నీరు లేకుండా చేసి రామన్న కతువ కట్టి గుండ్లకమ్మ కు నీరు రాకుండా చేసిన నాయకుణ్ణి నమ్ముతారా లేక తర్లుపాడు మండలం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడే నేను కావాలో

2 లో

# యర్రగొండపాలెంలో టీ కొట్టు యజమాని హత్య?

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెంలో వ్యక్తి హత్యకు గురైన సంఘటన గురువారం రాత్రి జరగగా శుక్రవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం టీ కొట్టు నిర్వహించే శ్రీను అనే వ్యక్తి త్రిపురాంతకం రోడ్ సెంటర్లో హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్ ను రప్పించి ఆధారాలు సేకరిస్తున్నారు. హత్యకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. ఆ ప్రదేశంలో అచ్చు బొమ్మ ఆడుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కదనరంగం లోకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు

**మొదటి పేజీ తరువాయి**

మరోవైపు అన్నా రాంబాబు తర్లుపాడు మండలంలో ప్రచారంలో ఉండగా, ఆయన సతీమణి దుర్గా కుమారి 9వ వార్డులో ప్రచారం నిర్వహించారు. అన్నా కుటుంబ సభ్యులతో పాటు, కౌన్సిలర్లు, అదేవిధంగా మునిసిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ ప్రచార రంగంలోకి దూకడంతో ఒకసారిగా మార్కాపురం పట్టణంలో వైసిపి శ్రేణుల్లో కొత్త జోష్ నింపినట్లయింది.వచ్చే పదిరోజులు ఇలాగే ప్రచార శైలిఉంటే మార్కాపురం పట్టణంలో వైసీపీకి మంచిమెజార్టీ వస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

# కందుల సమక్షంలో టిడిపిలో 10 కుంటుంబాలు చేరిక

**మొదటి పేజీ తరువాయి**

మీరే ఆలోచించుకోవాలని అన్నారు. ఆఖరి అవకాశం చివరి సారిగా ఒకే ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వాదం ఇవ్వాలని ప్రాధేయ పడ్డారు.గొల్లపల్లి గ్రామ అభివృద్ధికి తారు రోడ్డు వేశానని, నీటి ఇబ్బందులు లేకుండా చూసానని, పెన్షన్ లు ఇచ్చానని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఉడుముల చిన్నప రెడ్డి, వాణిజ్య విభాగం సభ్యులు పుచ్చనూతల గోపినాధ్ చౌదరి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మండల యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు గుర్రపుశాల నరసింహ,తర్లుపాడు గ్రామ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య,ఈర్ల కాశయ్య ఐటీడీపీ అధ్యక్షులు దొండపాటి శ్యామ్,ఐ టిడిపి గ్రామ అధ్యక్షులు గణేష్, రాజరపు సుబ్బారావు, టిడిపి నాయకులు అంగిరేకుల బాలకోటయ్య, గొల్లపల్లి టీడీపీ నాయకులు చింతం వెంకటేశ్వర్లు కొలగట్ల నారాయణ రెడ్డి, జాన్,దాసు, తదితరులు పాల్గొన్నారు.







# 25వ వార్డు లో వైకాపా నాయకుల ముమ్మర ప్రచారం



అగ్ని న్యూస్, మార్కాపురం:పట్టణంలోని 25 వ వార్డులో అవార్డు కౌన్సిలర్ చాటకొండు చంద్ర ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి నాయకులు శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ పాలకుడు జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని, అందుకు మనందరం వచ్చేఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైసిపి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగామనందరి నాయకుడు, మంచి మనసున్న మారాజు అన్నా రాంబాబును గెలిపించుకోవాలని,అలాగే ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం పట్టణ అభివృద్ధి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఈ సందర్భంగా చాటకొండ చంద్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రామడుగు రమేష్, పెసల జనార్ధన్,బిసా వాసు, కాళ్ళ ఆది, పానుగంటి మురళి, తాడువాయి నరసింహ పాల్గొన్నారు.

# 28,29 వార్డులలో వైకాపా ప్రచారం




అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 28,29 బ్లాక్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్న రాంబాబు కి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్ కోరారు. వైయస్సార్ కాంగ్రెసు ప్రభుత్వం తోనే ముస్లిం మైనార్టీల హక్కుల రక్షణ సాధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డాక్టర్ మఖ్బుల్ బాష,కౌన్సిలర్ సలీం ,కో ఆప్షన్ మెంబర్ అమీరుల్లాఖాన్, నాయకులు కరీం బాషా, కరిముల్లా,కార్యకర్తలు, రాజీనామా చేసిన వాలంటీర్లు, సోషల్ మీడియా రఫీ పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# 24 వ వార్డులో బుశ్శెట్టి ఎన్నికల ప్రచారం

## - వైకాపా విజయం లక్ష్యంగా పనిచేద్దాం



అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని 24వ వార్డులో అవార్డు వైసిపి కౌన్సిలర్ బుస్సెట్టి నాగేశ్వరరావు శుక్రవారం సాయంత్రం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా దరి చేరాయని గుర్తు చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన పాలన అందించిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మనందరి మనిషి, మంచి మనసున్న వ్యక్తి అన్నా రాంబాబను, ఎంపీగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ కిరణ్, పోలేపల్లి లక్ష్మీనారాయణ, రామడుగు గోపి,బుసెట్టి నారాయణ, బిందు, శ్వేతా,ఆరుద్ర,హరి,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే రాజీనామా చేసిన వాలంటీర్లు కూడా ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కంభాలపాడులో ఇంటింటికీ మన కందుల కార్యక్రమం



అగ్ని న్యూస్,పొదిలి: మండలంలోని కంబాలపాడు గ్రామంలో మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి తనయుడు కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు, కంబాలపాడు పంచాయతీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.




# బి సి వై పార్టీలోకి మాజీ సర్పంచ్

అగ్ని న్యూస్, మార్కాపురం: బిసి వై పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, రైతు బిడ్డ రావెళ్ళ భాగ్యలక్ష్మి సమక్షంలో కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల మాజీ సర్పంచ్ కార్యకర్తలు శుక్రవారం ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూస్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న భాగ్యలక్ష్మి కి అండగా ఉంటామని అన్నారు.

# కలిసి నడుద్దాం కెపి ని గెలిపిద్దాం

## - గిద్దలూరు పట్టణ నాయకులు బొంత పూర్ణ చంద్రారెడ్డి



అగ్ని న్యూస్, గిద్దలూరు: కలిసి నడుద్దాం కెపి ని గెలిపిద్దామని గిద్దలూరు పట్టణ నాయకులు బొంత పూర్ణ చంద్రారెడ్డి వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే నెల 13న జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పార్టీ ప్రతిష్టకు మరింతగా కృషి చేయాలని కోరుతూ బహిరంగ లేఖ ద్వారా తెలిపారు. గిద్దలూరు నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో ఉన్న 95 గ్రామ పంచాయతీల్లోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు విభేదాలు వీడి కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందనీ అన్నారు.

# నేడు అర్ధవీడు మండలంలో నాగార్జున రెడ్డి ఎన్నికల ప్రచారం




అగ్ని న్యూస్, గిద్దలూరు: శనివారం ఉదయం 8:00 గంటల నుంచి అర్ధవీడు మండలంలో గిద్దలూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి ప్రచారం నిర్వహించనున్నారనీ గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ కార్యాలయం వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమం మండలంలోని వెలగల పాయ, బొమ్మిలింగం, చెంచు కాలనీ, గన్నేపల్లి ,రంగాపురం,యాచవరం, పోతురాజుటూరు,బసిరెడ్డిపల్లి,మాగుటూరు, మాగుటూరు తాండ, కొత్తూరు, కాకర్ల, నాగులవరం,గ్రామాలలో జరుగుతుందని కావున నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, మండల ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు, డైరెక్టర్లు, మండల పార్టీ కన్వీనర్ లు, జేసియస్ ఇంచార్జిలు కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై జిల్లా పోలీసు విస్తృత అవగాహన




అగ్ని న్యూస్, కంభం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు, కంభం, అర్ధవీడు పీ ఎస్ పరిధిలో గ్రామాలను సందర్శించి ప్రజలకు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఓటు హక్కు ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో ఏమి చేయవచ్చు, చేయకూడదు అనే విషయాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించు కునేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన పెంచుకొని సూచనలను పాటించాలని సూచించారు. ఎన్నికల వేళ ప్రజలు గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని, ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేలా సహకరించాలని కోరారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటంజరుగుతుందని అడిషనల్ ఎస్పీ హెచ్చరించారు.అడిషనల్ ఎస్పీ వెంట కంభం సీఐ రామకోటయ్య, కంభం ఎస్సై రాజేష్, అర్ధవీడు ఎస్సై అనిత, సిబ్బంది ఉన్నారు.

## కుందురు తరపున ప్రచారం నిర్వహించిన కుటుంబ సభ్యులు



అగ్ని న్యూస్, అర్ధవీడు:పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోదరీమణులు పద్మ, రమ లు గడపగడపకి ప్రచారం నిర్వహించారు. వచ్చేనెల 13 న జరగనున్న ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి, యంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో అర్ధవీడు జడ్పిటిసి విజయమ్మ, అర్ధవీడు ఎంపీ వెంకట్రావు,సర్పంచ్ వసంతమ్మ, బోగోలు సర్పంచ్ పోతి రెడ్డి ఇతర నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో వ్యాపార రంగాలు కుదేలు

### - అన్నీ వర్గాల సంక్షేమం ఎన్డీయే కూటమితోనే సాధ్యం



అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్రంలో వైసీపీ పాలనలో వ్యాపార రంగాలు కుదేలయ్యాయని గిద్దలూరు ఎన్డీయే కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుండి అమ్మవారిశాల, పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించి వ్యాపార సముదాయాల యజమానులను కలుసుకొని టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ వర్గాల సంక్షేమం ఎన్డీయే కూటమితోనే సాధ్యమని,మీకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మైలేజీ చెకప్ పోటీలు

### - మైలేజీలో హీరో.... నాణ్యత లోను హీరో....



అగ్ని న్యూస్,మార్కాపురం: మోటార్ సైకిల్లలో హీరోకు మరొకటి సాటి లేదని సాయి కిరణ్ మోటార్స్ అధినేత జివి రమణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మార్కాపురంలో హీరో కంపెనీకి చెందిన హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ మైలేజ్ చెక్ అప్ చేసేందుకు నిర్వహించిన పోటీలను రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ చేయించుకోవాలన్నారు. అలా చేసుకోవడంతో మైలేజ్ పెరిగే అవకాశం ఉందన్నారు. మైలేజ్ పోటీల్లో షేక్ ఖాదర్ వలీ వాహనం 84 కిలో మీటర్లు, డి పెద్ద నాసరయ్యకు చెందిన వాహనం 84 కిలో మీటర్లు, సిహెచ్ కృష్ణకు చెందిన వాహనం 70 కిలోమీటర్ల మైలేజీతో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలవడం జరిగింది. అనంతరం బహుమతులను ప్రధానం చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# కూటమిలో కుంపట్లు



## - టిడిపి కి బిజెపి, జనసేన అంటే లెక్కలేనితం

అగ్ని న్యూస్,మార్కాపురం:టిడిపి కి బిజెపి, జనసేన అంటే లెక్కలేనితం ఎందుకనీ, తాము మర్యాదపూర్వకంగా కలిసినా స్పందనే లేదనీ కొనకనమిట్ల జనసేన మండల అధ్యక్షుడు అన్నంరమాకాంత్,బీజెవైఎం జిల్లా నాయకుడు కళ్ళం సుబ్బా రెడ్డి లు పేర్కొన్నారు.శుక్రవారం వారు అగ్ని న్యూస్ తో మాట్లాడుతూ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయ ణ రెడ్డి, ఎన్డీఏ కూటమిని కలుపుకోవాల్సిన పనిలేదా అని, రాష్ట్ర నాయకత్వం అందరం కలిసి పని చేయాలని తీర్మానం చేస్తే ఇక్కడ కనీసం బిజెపి,జనసేన నాయకులను టిడిపి నాయకులు పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.తమంత తామే మర్యాద పూర్వకంగా వచ్చి కలిసినా ఆరోజు నుంచి ఈరోజు వరకు కూడా మాకు ఏ విషయం పై ఎక్కడా కూడా సమాచారం రాలేదని ఆయన తెలిపారు. వాస్తవంగా తమకు టిడిపికి పని చేయాలని ఇష్టం లేదనీ కానీ ఎన్డీఏ కూటమివల్ల చేయవలసి వచ్చిందనీ తమ పట్ల అంటి ముట్టనట్లు టిడిపి వారు వ్యహరిస్తుంటే మీకు అను కూలంగా పని చేయవలసిన అవసరం మాకు ఏముందని వారు ప్రశ్నించారు.ఇలాగే టీడీపీ నాయకులు వ్యవహరిస్తే కొనకనమిట్ల మండలంలో మా దారి మేం చూసుకుంటామని స్పష్టం చేశారు.

## ఇడుపురులో ఇంటింటికి

# మన కందుల



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని ఇడుపూరు గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం కందుల రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. మార్కాపురం మండలం తెలుగు దేశంపార్టీ అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో ఇడుపూరు గ్రామ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)